ఆహ్లాదం.. ఆనందం.. ఆరోగ్యం

- సామ్–మామ్ ద్వారా శిశు సంరక్షణ
- చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం
- అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య పరీక్షలు
- పుష్కలంగా పౌష్టికాహారం పంపిణీ

ఆలమూరు: గర్భం దాల్చిన నాటి నుంచి ఆరోగ్యకరమైన శిశువు జన్మించే వరకూ ఆ మహిళల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఐసీడీఎస్ కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం మహిళ, శిశు సంక్షేమ శాఖ ద్వారా అనేక నిధులను వెచ్చిస్తూ, వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషణ ద్వారా ఆరు సరకులతో కూడిన కిట్లను అందజేస్తోంది. ఆహ్లాదకర వాతావరణంలో ప్రభుత్వం సమకూర్చిన ఆట వస్తువులతో అంగన్‌వాడీ చిన్నారులకు విద్యాబోధన చేస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మళ్లీ సామ్–మామ్ పథకాన్ని ప్రవేశపెట్టి, నిర్దేశించిన సమయంలో చిన్నారులకు ఐసీడీఎస్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తోంది, అపాయకరమైన వ్యాధులు సోకితే, సత్వరమే మెరుగైన వైద్య సాయానికి సామ్–మామ్ దోహదపడుతుంది. అలాగే వైద్యా రోగ్య శాఖ ద్వారా ఎప్పటికప్పుడు ఆరోగ్య రక్షణకు సూచనలు, సలహాలను అందిస్తూ.. ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. క్లస్టర్ పరిధిలోని కపిలేశ్వరపురం, కొత్తపేట, పి,.గన్నవరం, రాజోలు ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉన్నాయి.

సామ్–మామ్ నిర్వహణ ఇలా..

సీనియర్ వైద్య నిపుణులతో 104 వాహనం ద్వారా సివియర్ అక్యూట్ మాల్ న్యూట్రిషియన్ (సామ్), మోడరేట్ అక్యూట్ మాల్ న్యూట్రిషియన్ (మామ్) పేరిట అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఆరేళ్లు నిండే వరకూ వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివే విద్యార్థులకు నిర్ణీత ప్రమాణాలతో నిర్దేశించిన పరికరాలతో ఎత్తు, బరువును కొలిచి, ఐసీడీఎస్ రూపొందించిన యాప్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. సామ్–మామ్ నిబంధనల మేరకు తక్కువ బరువు ఉన్న చిన్నారులకు సమీప ఆరోగ్య కేంద్రంలో ప్రతి 15 రోజులకోసారి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. కండరాల బలహీనత, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి, వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, మరింత పౌష్టికాహారాన్ని అందజేస్తున్నారు. మూడు నెలల పాటు వైద్య పరీక్షలు చేసి, పౌష్టికాహారాన్ని అందించినా మార్పు రాని పక్షంలో జిల్లా ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య నిపుణలతో అత్యాధునిక చికిత్సను అందజేస్తున్నారు.

ప్రతి నెలా పౌష్టికాహారం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా 2020 సెప్టెంబర్ ఏడున ప్రవేశపెట్టిన వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషణ పథకం ద్వారా మాతా, శిశు సంరక్షణకు ప్రతి నెలా గర్భిణులు, బాలింతలకు వివిధ రకాల పౌష్టికాహార వస్తువులను అందిస్తున్నారు. రాగి పిండి (కిలో), అటుకులు (కిలో), వంట నూనె (అరకిలో), సజ్జ లేక జొన్న పిండి (కిలో), రోజుకు 200 ఎంఎల్ చొప్పున నెలకు ఐదు లీటర్ల పాలతో పాటు, బియ్యం, బెల్లం, చిక్కి, కోడిగుడ్లు, కందిపప్పును అందిస్తున్నారు.



గుమ్మిలేరులో అంగన్‌వాడీ రికార్డులను పరిశీలిస్తున్న సీడీపీఓ గజలక్ష్మి

మూడు నియోజకవర్గాల్లో పరీక్షల తీరిలా..

కొత్తపేట, రాజోలు, పి,గన్నవరం నియోజకవర్గాల్లోని 693 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. కొత్తపేట నియోజకర్గంలోనున్న 280 కేంద్రాల్లో 7,572 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, అందులో 37 మందికి, రాజోలు నియోజకవర్గంలోని 215 అంగన్‌వాడీ కేంద్రాల్లోనున్న 6,080 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, 45 మందికి, పి,గన్నవరం నియోజకవర్గంలో 198 అంగన్‌వాడీ కేంద్రాల్లోని 4,914 మంది చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, 32 మంది ఎత్తు, బరువు తక్కువ ఉన్నట్టు గుర్తించారు.

అలాగే చిన్నారులకు ప్రతి నెలా 2.5 కేజీల బాలమృతం ప్యాకెట్‌ను పంపిణీ చేస్తున్నారు. వీటి ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు మెరుగైన ఆరోగ్య రక్షణ లభిస్తుంది.

సంపూర్ణ పోషణతో ఆరోగ్య రక్షణ



వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య పోషణ కిట్ల ద్వారా చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు మెరుగైన ఆరోగ్య రక్షణ లభిస్తుంది. వారిలో పౌష్టికాహార లోపం, రక్తహీనత తగ్గి, శిశు, మాతృ మరణాల నియంత్రణకు తోడ్పాటును అందిస్తుంది. సామ్–మామ్ కార్యక్రమం ద్వారా గుర్తించిన పిల్లలకు ఈ పౌష్టికాహారాన్ని అదనంగా ఇస్తూ, ఎప్పటికప్పుడు మెరుగైన చికిత్సను అందజేస్తున్నాం.

– పి.శారద, సీడీపీఓ, కొత్తపేట

క్లుప్తంగా

జ్ఞాన సరస్వతీదేవికి పెన్నులు, పుస్తకాల పూజ



వాడపాలెంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న కమిటీ సభ్యులు

కొత్తపేట: మండలంలోని వాడపాలెంలో అయ్యప్పస్వామి, జ్ఞానసరస్వతీదేవి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు, పెన్నులు, పుస్తకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీపంచమి, శ్యామల నవరాత్రిలో భాగంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బందారు బులితాత, ఆలయ ఇన్‌చార్జ్ మట్టా బాబ్జి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు దొంతికుర్తి రామచంద్రశర్మ విశేష పూజలు నిర్వహించారు. ముఖ్యంగా అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొనగా సరస్వతీదేవికి ప్రత్యేక పూజలతో పాటు పెన్నులు, పుస్తకాలతో పూజించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులతో పాటు ప్రసాద వితరణ చేశారు.

నేడు వెంకన్న కల్యాణం

అంబాజీపేట: పుల్లేటికుర్రు గ్రామంలో వేంచేసిన శ్రీ, భూ సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణాన్ని సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త బచ్చు సుబ్రహ్మణ్యగుప్తా తెలిపారు. స్వామి వారి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం ధ్వజారోహణ, పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

రేపు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

పి.గన్నవరం: ఈనెల 20వ తేదీ ఉదయం 10.30 గంటలకు పి.గన్నవరం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ త్రిశూలపాణి తెలిపారు. సమావేశానికి ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

భక్తులకు స్వామివారి కలాల పార్సిల్



అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి కలాలను పార్శిల్ చేస్తున్న ఆలయ సిబ్బంది

అయినవిల్లి: చదువుల పండుగ పేరుతో శ్రీపంచమి సందర్భంగా స్వామి వారి చెంత ఉంచిన లక్ష కలాలను భక్తులకు ప్రసాదంగా ఆలయ అధికారులు కొరియర్, పోస్టల్ ద్వారా కసరత్తు ప్రారంభించారు. సుమారు 1500 మంది భక్తులకు లక్షకలాల పూజకు సంబంధించి రశీదు తీసుకుని సొమ్ము చెల్లించారు. వీరికి సుమారు 80 వేల కలాలు స్వామి ప్రసాదంగా పంపిస్తున్నారు. ఇందుకు ఆలయ అధికారులు భక్తుల చిరునామాకు చేరే విధంగా కొరియర్, పోస్టల్ ద్వారా ఈ కలాలను పంపించేందుకు ఏర్పాట్లు చేశారు. విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడటంలో ఈ కలాలు త్వరితగతిన వారికి చేరేందుకు ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. త్వరితగతిన కలాలు పంపించేందుకు ఆలయ సిబ్బంది పనిచేస్తున్నారు. ఇప్పటికే 30 వేల కలాలు భక్తులకు పంపించినట్లు ఆలయ సిబ్బంది తెలిపింది.

ఆత్మరక్షణకు తైక్వాండో అవసరం



అంబాజీపేటలో తైక్వాండో గ్రేడ్ టెస్ట్‌లో పాల్గొన్న క్రీడాకారులు

అంబాజీపేట: ఆత్మరక్షణతో పాటు మానసికోల్లాసానికి, ఆరోగ్యానికి తైక్వాండో ఎంతో అవసరమని హెచ్‌ఎం కడలి సాయిరామ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తైక్వాండో ప్రధాన కార్యదర్శి, బ్లాక్ బెల్ట్ ఎగ్జామినర్ బి.అర్జునరావు అన్నారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో తైక్వాండో క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌లు సీనియర్ కోచ్ పితాని త్రిమూర్తులు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి 88 మంది క్రీడాకారులు గ్రేడింగ్ టెస్ట్‌లో పాల్గొన్నారన్నారు. అర్జునరావుతో పాటు సీనియర్ కోచ్ కె.సత్యనారాయణల పర్యవేక్షణలో గ్రేడ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఎల్లో, ఎల్లో 1, గ్రీన్, గ్రీన్ 1, బ్లూ, బ్లూ 1, రెడ్ బెల్ట్‌ల గ్రేడింగ్ సంబంధించి 88 మంది బెల్ట్ గ్రేడింగ్ పొందారు. కార్యక్రమంలో బి.కుష్వీర్, పి.మణికంఠ, పితాని భార్గవిశ్రీకళ, కె.రమేష్, టి.రాజశేఖర్ పాల్గొన్నారు.

వైభవంగా ముసలమ్మ తీర్థం

ఆలమూరు: మండలంలోని పెనికేరులో వేంచేసిన పుంతలో ముసలమ్మ జాతర, తీర్థం ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆయనకు ఆలయ కమిటీ ఘనంగా స్వాగతం పలికింది. పరిసర ప్రాంతాల భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

సొంతింటి కల నిజం చేస్తున్న జగన్



ఆత్రేయపురంలో ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

- ఆత్రేయపురంలో 344 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ
- కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తాం

ఆత్రేయపురం: ప్రతి మనిషికి సొంతిల్లు ఒక కల అని.. ఆ కలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నిజం చేస్తుందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆత్రేయపురంలో తహసీల్దార్ టి.వెంకటరామయ్య ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 344 మందికి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని పంపిణీ చేశారు. ఆత్రేయపురం, ఉచ్చిలి, వసంతవాడ, వెలిచేరు, తాడిపూడి, గ్రామాల ఆడపడుచులకు పసుపు, కుంకుమ, రవిక, గాజులతో ఇళ్ల పట్టాలను అందజేసి ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ప్రాంతాల్లో రోడ్లు, విద్యుత్‌తో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో 17 వేలకు పైగా ఇళ్ల పట్టాలు అందించామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని వారిని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జెడ్పీటీసీ బోణం సాయిబాబు, జిల్లా పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, మాజీ ఏఎంసీ చైర్మన్ ముదునూరి రామరాజు, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాసరాజు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పెన్మెత్స బంగరాజు, జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు రాయి వెంకటేశ్వరరావు, కొల్లి శ్యాంసన్, సర్పంచ్‌లు ఉత్రింకల త్రిమూర్తులు, గాదిరాజు రామకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ క్లినిక్‌లతో పేదలకు ఆరోగ్య సేవలు

అంబాజీపేట: గ్రామీణ చికిత్సా కేంద్రాల ఏర్పాటుతో పేద ప్రజలందరికీ ఆరోగ్య సేవలు అందుతున్నాయని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. చిరతపూడిలో ఆదివారం డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ఎమ్మెల్సీ, జెడ్పీ చైర్మన్‌లు ప్రారంభించారు. రూ.3 లక్షలతో బైర్రాజు ఫౌండేషన్ ఆవరణలో లూటుకుర్తి వెంకటరత్నం, సత్యనారాయణమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి సోదరుడు విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ఎల్‌ఆర్‌కె మూర్తి, వెంకటరత్నం కుమారులు, ఎన్‌ఆర్‌ఐలు వెంకట త్రినాథ్, నాగరాజులు, వైయస్సార్ విలేజ్ క్లినిక్, ఆయుష్మాన్‌భవ భారత్ సెంటర్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సూర్యనారాయణ, ఇన్‌చార్జి వేణుగోపాలరావులు మాట్లాడుతూ గ్రామీణ చికిత్స కేంద్రాల ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు. అనంతరం వెంకటరత్నం మనవడు ఎన్నారై లూటుకుర్తి శ్రీధర్ అమెరికాలోని సహాయం ట్రస్ట్ ద్వారా 40 మంది వితంతువులకు, 20 మంది దివ్యాంగులకు, 25 మంది పేద విద్యార్థులకు రూ.1500 చొప్పున వెరసి 85 మందికి రూ.1,27,500 ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం అతిథులను, లూటుకుర్తి కుటుంబ సభ్యులను, పుర ప్రముఖులను సన్మానించారు.



చిరతపూడిలో వైఎస్సార్ విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, ఇన్‌చార్జి వేణుగోపాలరావు

బైర్రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 46 రకాల మందులను పంపిణీ చేశారు. తొలుత బైర్రాజు ఫౌండేషన్ ఆవరణలో లూటుకుర్తి వెంకటరత్నం, సత్యనారాయణమ్మ, దొమ్మేటి వెంకటరెడ్డి, అబ్దుల్ కలాం విగ్రహాలను ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణరావు, ఇన్‌చార్జి వేణుగోపాలరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పీకే రావులు ప్రారంభించారు. కార్యక్రమంలో శిల్పి డి.రాజ్‌కుమార్, రాష్ట్ర దృశ్యకళల అకాడమీ చైర్‌పర్సన్ కుడిపూడి సత్యశైలజ, మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరిదేవి, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, సర్పంచ్ కోట బేబీ రాణి, పేరి శ్రీనివాస్, విత్తనాల శేఖర్, దొమ్మేటి సత్యమోహన్, మట్టపర్తి హరి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం.. పారదర్శకం

ఆలమూరు: ప్రజా సంక్షేమం.. నియోజకవర్గ అభివృద్ధి.. పారదర్శకత ప్రామాణికంగా పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరిస్తూ మండలంలోని పినపళ్లలో ఆదివారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి తొలివిడత నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష ఆదరణ లభించింది. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, పార్టీ నేతలు చామకూరి శ్రీనివాసు, పాలింగి ఉమాదేవి, పిల్లి ధనరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు విజ్జన అబ్బు ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. గడచిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీల మేరకు ప్రవేశపెట్టిన నవరత్నాల వల్ల తమకు కలిగిన లబ్ధిని ఆయన ఇంటింటికి వెళ్లి గణాంకాలతో సహా వివరించారు. గ్రామస్తులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగారు. పేదల అభ్యున్నతి శ్రమిస్తున్న సీఎం జగన్‌ను రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని జగ్గిరెడ్డి విజ్ఞప్తి చేశారు. గ్రామానికి చెందిన మాజీ మంత్రి సంగిత వెంకటరెడ్డి ఆశయ సాధనకు తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యతను తీసుకుంటానన్నారు. అర్హులైన లబ్ధిదారులకు నవరత్న పథకాల వల్ల రికార్డు స్థాయిలో రూ.12.42 కోట్లు లబ్ధి చేకూర్చిన ప్రభుత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర వైఎస్సార్ సీపీ సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతా మహాలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్లు నెక్కంటి వెంకట్రాయుడు, మోటుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



పినపళ్లలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డికి హారతులిస్తున్న మహిళలు

మరోసారి జగనన్నను గెలిపించండి

అయినవిల్లి: ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి శాసనసభ, పార్లమెంట్ వైఎస్సార్ సీపీ అభ్యర్థులను, మరోసారి సీఎం జగన్‌ను గెలిపించాలని పి.గన్నవరం వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్, జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు అన్నారు. మండలంలోని పొట్టిలంక, కొండుకుదురు, శంకరాయగూడెం గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని అయా గ్రామాల్లోని దేవత మూర్తుల ఆలయాల్లో కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి ప్రారంభించారు. అలాగే అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విప్పర్తి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి దిశగా ప్రయాణించాలన్నా, పేద ప్రజలకు ప్రభుత్వం నుంచి సంక్షేమం అందలన్నా రాష్ట్రానికి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రావాలన్నారు. ఆయనతోనే రాష్ట్రం పురోగతి దిశగా పయనిస్తుందన్నారు. ఓటు వేసే సమయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మరిచిపోవద్దన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కుడుపూడి విద్యాసాగర్, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, సర్పంచులు కొనే సునీతసుబ్బలక్ష్మి, బొక్కా కామేశ్వరరావు, వాసంశెట్టి తాతాజీ, కుడుపూడి రామకృష్ణ, యడ్ల కిరణ్‌బాబు, బొంతు శ్రీనివాస్, అడ్డగళ్ళ సాయిరాం, పోతుల హేమసుందరం తదితరులు పాల్గొన్నారు.



పొట్టిలంకలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న విప్పర్తి వేణుగోపాలరావు

వైఎస్సార్ సీపీని గెలిపించడమే లక్ష్యం

అంబాజీపేట: సంక్షేమ పథకాల ద్వారా కోట్లాది రూపాయలు అన్ని వర్గాల ప్రజలకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి లబ్ధి చేకూర్చినందున ప్రజలంతా రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, ఉభయ గోదావరి జిల్లాల గ్రీవెన్స్ కన్వీనర్ పేరి శ్రీనివాస్ అన్నారు. ఇసుకపూడి, మొసలపల్లి గ్రామాల్లో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల శేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. వెంకటేశ్వరరావు, వరలక్ష్మి, శ్రీనివాస్‌లతో పాటు మండల శాఖ అధ్యక్షుడు శేఖర్ మాట్లాడుతూ గత టీడీపీ పాలనకు ప్రస్తుతం వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలన మధ్య వ్యత్యాసాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్సిన బాధ్యత మన పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి సువర్ణ పాలన అందిస్తున్న విషయాన్ని ప్రతి ఓటరుకు వివరించి మరోసారి జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసేలా ఆశీర్వదించాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విత్తనాల శేఖర్‌ను పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట బేబిరాణి, సొసైటీ అధ్యక్షులు బొంతు శ్రీనివాస్, నందుల ఆదినారాయణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, మట్టపర్తి హరి, ఎంఎం శెట్టి, దంతులూరి శ్రీనురాజు తదితరులు పాల్గొన్నారు.



ఇసుకపూడిలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు శేఖర్‌ను సత్కరిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

భవిష్యత్తు ఆలోచించేవాడే రాజనీతిజ్ఞుడు

బీసీల ఆత్మీయ సభలో ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యే జగ్గిరెడ్డి



దేవరపల్లిలో బీసీ సోదరుల ఆత్మీయ సభలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్

రావులపాలెం: పదవులు ఎలా పొందాలి, ఎలా కాపాడుకోవాలి అని ఆలోచించేవారు రాజకీయనాయకుడని, రేపటి భవిష్యత్తు గురించి ఆలోచించే వారు రాజనీతిజ్ఞుడని రాజ్యసభ సభ్యుడు(ఎంపీ) పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. శనివారం రాత్రి దేవరపల్లిలో గడపగడపకూ మన ప్రభుత్వం అనంతరం జరిగిన బీసీ సోదరుల ఆత్మీయ సభలో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. బోస్ మాట్లాడుతూ ప్రస్తుతం సీఎం జగన్ రేపటితరం భవిష్యత్తు గురించి నిరంతరం ఆలోచన చేసి విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి మన పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసి రాజనీతిజ్ఞుడయ్యారన్నారు. బీసీలు న్యాయమూర్తులుగా పనికిరారని లేఖ రాసిన ఘనత చంద్రబాబుదని, ఈ విషయాన్ని పార్లమెంట్‌లో తాను ప్రస్తావిస్తే సభికులు అందరూ ఆశ్చర్యపోయారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోరని, రాజకీయ నాయకులపై ప్రజలు నమ్మకం కోల్పోతున్న ఈ తరుణంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో 99.5 శాతం అమలు చేసి చూపించారన్నారు. హామీలు అమలు చేయలేకపోతే ఈ ఐదేళ్ల తర్వాత పార్టీని రద్దు చేసి రాజకీయాల నుండి శాశ్వతంగా దూరం అవుతామని చెప్పిన నిబద్ధత ఉన్న నాయకుడు జగన్ అని కొనియాడారు. మోసగాడు చంద్రబాబు 2014లో 642 హామీలను ఇచ్చి 600 పైగా హామీలు గాలికి వదిలేసి హామీల చిట్టాను ఇంటర్నెట్ నుంచి తొలగించుకున్నారని ఎద్దేవా చేశారు. మాజీ టీడీపీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బలహీన వర్గాలకు చెందిన జంపా వీరభద్రరావు ట్రస్ట్ ఫర్ ఎడ్యుకేషన్ భూములు 7 ఎకరాలు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి అమ్మేశారన్నారు. ఇది మేము అనడం కాదు జంపా కుటుంబసభ్యులే అంటున్నారని వారికి సమాధానం చెప్పాలన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొత్తపేట, ఆలమూరు ఏఎంసీ చైర్మన్లుగా, రావులపాలెం జెడ్పీటీసీగా శెట్టిబలిజ వర్గానికి ఇవ్వడం, కొత్తపేట ఎంపీపీగా గౌడ సామాజికవర్గానికి చెందిన మార్గన గంగాధర్‌కు ఇవ్వడం చూస్తే ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి మనమంతా రుణపడి ఉండాలని స్థానిక బీసీ నేతలు అన్నారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి మాట్లాడుతూ బీసీ లు అంటే వెనకబడిన వర్గాలు కాదు వెన్నెముక వర్గాలని చెప్పి, బీసీలకు సామాజిక సాధికారతను పెద్ద పీట వేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం మన జగనన్న అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, కొత్తపేట ఎంపీపీ మార్గన గంగాధరరావు, శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ బొక్కా వెంకటలక్ష్మి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు అప్పారి విజయకుమార్, వైస్ ఎంపీపీ గన్నవరపు వెంకట్రావు, సర్పంచ్ దొమ్మేటి అర్జునరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కత్రి వీర్రెడ్డి, పితాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ సేవలు స్ఫూర్తిదాయకం



అసిస్టెంట్ గవర్నర్ తిరుమలరావును సత్కరిస్తున్న రొటేరియన్లు

రాజోలు: రోటరీ సేవలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా ఎన్నికైన బొరుసు వెంకట తిరుమలరావు అన్నారు. ఆదివారం ఆయనను రాజోలు రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఏడిద కవీంద్ర, లక్ష్మణరావుల ఆధ్వర్యంలో రొటేరియన్లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ రాజోలు, ముమ్మిడివరం, అమలాపురం, కొత్తపేట రోటరీక్లబ్‌ల సమన్వయంతో రోటరీ సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తానన్నారు. రొటేరియన్లు తణుకు శ్రీనివాసరావు, అడబాల నాని, తిక్కిశెట్టి లక్ష్మీనారాయణ, బోళ్ల పూర్ణ చంద్రరావు, లక్కింశెట్టి రత్నబాబు, మొహిద్దీన్ కిష్వర్, నామన షణ్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

పక్షవాతం బాధితుడికి ఆర్థిక సాయం



బాధితుడికి సాయం అందజేస్తున్న సంస్థ సభ్యులు

రావులపాలెం: పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి వైద్యానికి స్థానిక కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేసినట్టు ఆదివారం సభ్యులు తెలిపారు. గ్రామానికి చెందిన మిరియాల ఖాదర్‌బాబు (63) పక్షవాతంతో బాధపడుతున్నాడు. బుర్ర కథలు చెప్పుకుంటూ జీవనం సాగించే వీరికి వైద్యం చేయించుకునే స్తోమత లేకపోవడంతో సాయం చేయమని కాశీ అన్నపూర్ణ దేవి సేవా సంస్థ సభ్యులను కోరారు. దీంతో ఖాదర్ బాబుకి రూ.10 వేల నగదును సేవా సంస్థలు అందజేశారు.

వైభవంగా వీరభద్రేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠ



పెదపట్నంలంకలో శాంతి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

మామిడికుదురు: పెదపట్నంలంకలో నూతనంగా నిర్మించిన భద్రకాళీ సమేత బాల వీరభద్రేశ్వరస్వామి నూతన ఆలయ, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. మాఘ శుద్ధ నవమి ఉదయం 10.42 గంటలకు రోహిణీ నక్షత్రయుక్త మేష లగ్నంలో గంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రతిష్ఠా మహోత్సవం కనులపండువగా జరిపించారు. శిరిగినీడి గోపీనాథ్, హేమజ్యోతి దంపతులు ప్రధాన కర్తలుగా పాల్గొని పూజలు చేశారు. గణపతి పూజతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పుణ్యాహవాచనం అనంతరం స్వామి వార్ల యంత్ర, విగ్రహ ప్రతిష్ఠలను భక్తుల కోలాహలం నడుమ ఘనంగా జరిపించారు. అనంతరం స్వామి వారి శాంతి కల్యాణంలో పలువురు దంపతులు కర్తలుగా పాల్గొన్నారు. మహదాశీర్వచనం అనంతరం అఖండ అన్న సమారాధన జరిగింది. పాశర్లపూడి ఉత్తరబాడవలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా ఆదివారం పలు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆయా కార్యక్రమాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మళ్లీ సీఎంగా జగన్ విజయం ఖాయం



అబుదాబిలో జై జగన్ అంటూ నినదిస్తున్న రాజోలు నియోజకవర్గ వాసులు

రాజోలు: రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం ఖాయమని అబుదాబిలో ఉద్యోగం చేస్తున్న రాజోలు నియోజకవర్గ వాసులు అన్నారు. జై జగన్.. జై రాపాక అంటూ అబుదుబాయిలోని పలు ప్రాంతాల్లో వారు నినదించారు. దానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలను ఆదివారం సోషల్‌మీడియాలో పోస్టు చేశారు. ఎన్నికల సమయానికి స్వగ్రామానికి వచ్చి వైఎస్సార్ సీపీ విజయానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామానికి చెందిన చెవ్వాకుల శ్రీనివాస్‌కుమార్, జ్యోతిబాబు, చరణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ జెండాలను చేతపట్టుకుని ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. గెడ్డం బాబూరావు, చెవ్వాకుల రాజేశ్వరరావు, అశోక్, నల్లి శివ, శృతి, చింతా మహేష్, రాపాక భరత్, రాంబాబు, జి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.